
తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, ఆగస్టు 15, 2025 | సంపుటి-1 సంచిక-246 పేజీలు- 10
The Largest Readers Local Digital Daily



- 26 ఏళ్ళు గడిచినా ప్రజల గుండెల్లో కొలువైన నేత
- అంచెలంచెలుగా ఎదిగిన ప్రజా నాయకుడు
- కలెక్టర్‌నే బదిలీ చేయించిన ఘనుడు
- తక్కువ కాలంలోనే ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన యువనేత

# చిరస్మరణీయుడు వాకిటి లక్ష్మారెడ్డి!

## నేడు లక్ష్మారెడ్డి వర్ధంతి




యువ నాయకుడు..సౌమ్యుడు, స్నేహశీలి, సున్నితమైన మనసు కలిగినవాడిగా పేరుగాంచిన వాకిటి లక్ష్మారెడ్డి చనిపోయి 26 సంవత్సరాలు గడిచినా ఇంకా ప్రజల గుండెల్లో గుర్తిండిపోయారు..రెండున్నర దశాబ్ధాల క్రితమే ఒక ఎమ్మెల్యే కూడా చేయలేని విధంగా అభివృద్ధి పనులు చేసిన ఘనత ఆయనది. కిందిస్థాయి నుంచి అంచెలంచెలుగా రాజకీయంలో తనకంటూ గుర్తింపు పొంది ఎమ్మెల్యేగా పోటీ చేసే స్థాయికి ఎదిగిన నేత లక్ష్మారెడ్డి. స్వాతంత్ర్యం వచ్చిన రోజునే తనువు చాలించిన లక్ష్మారెడ్డి వర్ధంతి శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సిరి దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం...

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

వివరాలు 3లో

# సాంకేతిక విద్య అందించడమే లక్ష్యం



- నాలుగు కోర్సులతో శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభం
- రాబోయే పదేళ్లలో అధునాతన సౌకర్యాలతో కళాశాల నిర్మాస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

5

# పదవీకాలం పొడిగిస్తారా?

- నేటితో ముగుస్తున్న వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవులు
- ప్రత్యేక అధికారులను నియమిస్తారా ?
- నామినేటెడ్ పదవులు అవుతాయా !




2



# పంద్రాగస్టుకు సర్వం సిద్ధం

- 9:30 గంటలకు జండాను ఆవిష్కరించనున్న మంత్రి దామోదర రాజనర్సింహ
- పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హేమావతి

2



# బీ అలర్ట్

## మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు

- హెచ్చరిస్తున్న భారత వాతావరణ శాఖ
- జిల్లా యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలి
- ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలి
- రాబోయే 24 గంటల్లో మెదక్, సంగారెడ్డి జిల్లాలో రెడ్ అలర్ట్
- సహాయక చర్యలకు రూ.కోటి విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

4








రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చ రికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవల సిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు.

- సిద్దిపేట, సంగారెడ్డి (సిరి న్యూస్)

# పదవీకాలం పొడిగిస్తారా?

- నేటితో ముగుస్తున్న వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ పదవులు
- ప్రత్యేక అధికారులను నియమిస్తారా
- నామినేటెడ్ పదవులు అవుతాయా

**పాపన్నపేట ఆగస్టు 14 (సిరి న్యూస్) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ల పదవీకాలం ఈ నెల 15వ తేదీతో ముగియనుంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ పదవులను ప్రభుత్వం పొడిగిస్తుందా, లేక ప్రత్యేక అధికారులను నియమిస్తుందా అనే చర్చలు జోరందుకున్నాయి. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో మూడు వ్యవసాయ సహకర సంఘాలు, ఉన్నాయి అతి పెద్ద సహకార సంఘం మైన కొత్తపల్లి, సొసైటీ కి కాంగ్రెస్ పార్టీకి చెందిన త్యర్ల రమేష్ గుప్త చైర్మన్ గా కొనసాగుతున్నారు పాపన్నపేట వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన మల్లేశం గుప్త చికోడ్ సొసైటీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన దత్తరాజు గుప్త లు కొనసాగుతున్నారు

## ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూపులు

వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ ల పదవీ కాలం ఫిబ్రవరి లోనే ముగిసింది. అయితే, ప్రభుత్వం దానిని ఆరు నెలలపాటు పొడిగించింది. ఇప్పుడు ఆ గడువు కూడా ముగుస్తున్న నేపథ్యంలో, ఆ పదవుల్లో ఉన్నవారు, కొత్తగా పదవులను ఆశించేవారు ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.

## రాజకీయ ఆధిపత్యం కోసం నాయకుల వ్యూహాలు

పాపన్నపేట మండలంలో మూడు వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. వీటికి చైర్మన్ లుగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు. సహకార




సంఘాలపై తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి వివిధ రాజకీయ వర్గాలు వ్యూహాలు పన్నుతున్నాయి.ఆ పదవులు ఆశించే నాయకులు అందరు ప్రభుత్వ ఆదేశాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## నామినేటెడ్ పదవులుగా మారుస్తారా?

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ ల పదవులను ప్రభుత్వం నామినేటెడ్ పదవులుగా మార్చే అవకాశముందా? అన్న అంశం కూడా చర్చనీయాంశమైంది. ఆ దిశగా ప్రభుత్వం నుంచి ఎలాంటి సూచనలు వస్తాయోనని ఆశావహులు నాయకులు ఎదురుచూస్తున్నారు మండలంలో పెరిగిన రాజకీయ ఉత్కంఠ సహకార సంఘాలపై రాజకీయ ఆధిపత్యం సాధించడానికి వివిధ వర్గాల మధ్య వ్యూహాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# పంద్రాగస్టుకు సర్వంసిద్ధం

- 9:30 గంటలకు జండాను ఆవిష్కరించనున్న మంత్రి దామోదర రాజనర్సింహ
- పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 14 (సిరి న్యూస్) :**సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ ను 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా సిబ్బంది పరేడ్ ప్రాక్టీస్ ను ఎస్పీ పరిశీలించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరేడ్ గ్రౌండ్స్ ను జాగిలాలతో, బాంబ్ స్క్వాడ్లతో తనిఖీలు చేయిస్తూ అన్నిరకాల భద్రతపరమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు సి.దామోదర రాజనర్సింహ ప్రధాన అతిథిగా హాజరై జాతీయ జండాను ఆవిష్కరించనున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హేమావతి

**సిద్దిపేట 14 ఆగస్టు (సిరి న్యూస్) :** 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వాణ కోసం జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలో గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో చేస్తున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి వచ్చే ముఖ్య అతిథికి, ఇతర విఐపి లకు, అధికారులకు, మీడియా వారికి, విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వర్షాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని, జాతీయ సమైక్యత ప్రతిబింబించేలా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ముందస్తు నిర్దేశించిన సమయం ప్రకారం పోలీస్ పెరేడ్, ముఖ్య అతిథి ప్రసంగం, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రశంస పత్రాల ప్రధానం తదితరుల అన్ని కార్యక్రమాలు నిర్వహించాలని, స్టేజి డెకరేషన్, సౌండ్ సిస్టం ఏర్పాటు, వివిధ శాఖల స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ ఇతర అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.









# మంజీరా నది ఉధృతి

## తాత్కాలికంగా ఏడుపాయల వన దుర్గభవాని ఆలయం మూసివేత

**పాపన్నపేట ఆగస్టు 14 (సిరి న్యూస్) :** తెలంగాణలో అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం ఏడుపాయల శ్రీ వన దుర్గభవాని ఆలయం తాత్కాలీకంగా మూసివేయబడింది.భారీ వర్షాలు,పడే అవకాశం ఉన్నట్లు వాతావరణం శాఖ సూచన మేరకు సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేయడంతో మంజీరా నదిలో వరద ప్రవాహం విపరీతంగా పెరిగింది. దీంతో ఆలయం ముందు పాయాలో వరద నీరు భారీగా ప్రవహిస్తుంది.

## భక్తుల భద్రతే మా ప్రధానం!

భక్తుల క్షేమం దృష్ట్యా ఆలయాన్ని గురువారం తాత్కాలికంగా మూసివేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం, ఆలయ ప్రధాన ద్వారం వద్ద రాజగోపురంలో శ్రీ వన దుర్గ భవాని అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి, భక్తులు దర్శనం చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అర్చకులు ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వరద తగ్గుముఖం పట్టగానే ఆలయాన్ని తిరిగి తెరుస్తామని, అప్పటివరకు భక్తులు సహకరించాలని ఆలయ ఈవో చంద్రశేఖర్ కోరారు. ప్రధాన ఆలయం వైపు ఎవరు వెళ్లకుండా బార్కేట్లు ఏర్పాటు చేసి సెక్యూరిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ ప్రతాపరెడ్డి రవికుమార్ శ్యామ్ బ్రహ్మచారి సాయిబాబా నరేష్, ఆలయ అర్చకులు పార్థివ శర్మతో పాటు తదితరులు పాల్గొన్నారు





# చిరస్మరణీయుడు వాకిటి లక్ష్మారెడ్డి!

- 26 ఏళ్ళు గడిచినా ప్రజల గుండెల్లో కొలువైన నేత
- అంచెలంచెలుగా ఎదిగిన ప్రజా నాయకుడు
- కలెక్టర్‌నే బదిలీ చేయించిన ఘనుడు
- తక్కువ కాలంలోనే ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన యువనేత

**నేడు లక్ష్మారెడ్డి వర్ధంతి**





(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండలానికి చెందిన లక్ష్మారెడ్డి యువకుడిగా ఉన్నప్పటి నుండే రాజకీయాలపై మక్కువ పెంచుకున్నారు. అయితే లక్ష్మారెడ్డి రాజకీయాల్లోకి రావడం ఆయన తండ్రికి ఇష్టం లేకపోయినప్పటికీ లక్ష్మారెడ్డి మాత్రం చాలా ఆసక్తితోనే ముందడుగు వేశారు. యంగ్‌మెన్ క్లబ్ చైర్మన్ నుండి మొదలైన రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్యేకు పోటీ చేసే స్థాయికి ఎదిగారు. అయితే ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకున్నా అవకాశం దక్కకుండానే చిన్న వయస్సులోనే తనువు చాలించాడు. లక్ష్మారెడ్డి మృతి చెంది 26 సంవత్సరాలు గడిచినా ఆయన చేసిన అభివృద్ధి, సాయం పొందిన పేదలు వారి గుండెల్లో నిలుపుకున్నారు. ప్రస్తుతం ఆయన సతీమణి సునీతారెడ్డి మంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

## లక్ష్మారెడ్డి రాజకీయ ప్రస్థానం...

లక్ష్మారెడ్డి చిన్న వయస్సులోనే రాజకీయ రంగ ప్రవేశం చేశారు. మొదట్లో 1981లో యంగ్‌మెన్ అసోసియేషన్ పేర క్లబ్‌ను ఏర్పాటు చేయగా దానికి చైర్మన్‌గా పనిచేశారు. అక్కడి నుండి మొదలైన రాజకీయ ప్రస్థానం అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. 1983లో నేరుగా సర్పంచ్‌గా ఎన్నికయ్యా రు. సర్పంచ్‌గా తన గ్రామానికి ఎన్నో అభివృద్ధి పనులు చేసి మంచి పేరు సంపాదించారు. 1987లో కాంగ్రెస్ పార్టీ సమితి అధ్యక్షునిగా పనిచేశారు. ఆ తర్వాత జడ్పీటీసీగా పోటీ చేయాలని 1995లో జరిగిన ఎన్నికల్లో శివంపేట జడ్పీటీసీగా గెలుపొందారు. జడ్పీటీసీగా ఎన్నిక య్యాక అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అచిరకాలంలోనే ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి పేరు తెచ్చుకున్నారు. రైతుల సమస్యలపై పోరాటం చేయడంతో 1997లో రైతు సమితి అధ్యక్షునిగా పనిచేశారు. ఓవైపు రాజకీయంలో చురుకుగా పనిచేస్తూనే ఎయిర్ ఫోర్స్‌లో ఎంట్రీ టికెట్ కాంట్రాక్టు తీసుకున్నారు. అలాగే కంటోన్మెంట్‌లో టోల్ టాక్స్ లో భాగస్వామిగా ఉన్నారు. వాటి ద్వారా వచ్చిన ఆదా యాన్ని ప్రజల సమస్యల కోసం ఖర్చు పెట్టేవాడని అతని సన్నిహితులు కొందరు తెలిపారు. ఒక్క నర్సాపూర్ నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా లక్ష్మారెడ్డి మంచి గుర్తింపు పొందారు. ప్రతిపక్షం, విపక్షమనే తేడా లేకుండా లక్ష్మారెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలబడేవారు. సమస్యలపై అధికారులను నిలదీసి సమస్య పరిష్కారమయ్యేలా కృషి చేసేవారు.



**Vakiti Laxma Reddy**
DOD : 15th August 1999

## ప్రజా సేవకుడిగా గుర్తింపు...

సర్పంచ్ నుంచి జడ్పీటీసీగా ఎదిగిన లక్ష్మారెడ్డికి ప్రజల్లో మంచి గుర్తింపు వచ్చింది. ఇందుకు ఆయన చేసిన అనేక అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనంగా నిలుస్తాయి. ప్రజా సేవ చేయడంలో లక్ష్మారెడ్డి ముందు వరుసలో ఉండేవారు. పేదవాళ్ళను తనకు తోచిన విధంగా సాయం చేసేవారు. గ్రామాల్లో రోడ్లు, సీసీ రోడ్లు వేయించడంతో పాటు తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో అనేక బోర్లు వేయించి ప్రజల దాహార్తిని తీర్చారు. లక్ష్మారెడ్డి శివంపేట జడ్పీటీసీగా ఉన్నప్పటికీ నర్సాపూర్ తాలుకా స్థాయిలో గుర్తింపు పొందారు. యువనేతగా రాజకీయంగా అంచెలంచెలుగా ఎదుగుతూ ఎమ్మెల్యేగా పోటీ చేసే స్థాయిని పెంచుకున్నారు. అంతేగాకుండా బాండెడ్ లేబర్ల కోసం పోరా టం చేసి వారికి బండ్లు, వారి ప్రాంతాలను అభివృద్ధి చేయించారు. పాఠశాలలు మంజూరు చేయించడమే కాకుండా గదులను కూడా ఏర్పాటు చేయించారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉండడంతో అప్పటి ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న ప్రస్తుత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నర్సాపూర్ తాలుకాకు 25 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయిస్తే తాలుకా స్థాయిలో వాటిని ఏర్పాటు చేయించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో ముఖ్య నేతలు సైతం లక్ష్మారెడ్డి గురించి చర్చించుకునేవారంటే రాజకీయాల్లో ఎంత గుర్తింపు తెచ్చుకున్నారో అర్థం చేసుకోవచ్చు.


## కలెక్టర్‌ను బదిలీ చేయించిన ఘనుడు

లక్ష్మారెడ్డి జడ్పీటీసీగా ఉన్నప్పుడు ఉమ్మడి జడ్పీ సంగారెడ్డిలో ఉండేది. జడ్పీ సమావేశంలోనే అప్పటి జిల్లా కలెక్టర్ సుమారు రూ.4.5 కోట్ల దుర్వినియోగానికి పాల్పడ్డాడని సమావేశంలో నిలదీసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అప్పటి కలెక్టర్‌ను ఆరోపణల నేపథ్యంలో బదిలీ చేశారు. ప్రజా సమస్యలపై ఎవరికీ భయపడకుండా నిక్కచ్చిగా నిలదీసేవారు. అంతేగాకుండా రాజకీయంగా చక్రం తిప్ప డంలో కూడా లక్ష్మారెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. అప్పటి జడ్పీ చైర్మన్‌గా టీడీపీ పార్టీకి చెందిన శ్రీనివాస్‌గౌడ్ పనిచేస్తున్నారు. అతనిపై సభ్యులు అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెడితే కాంగ్రెస్‌లో ఉన్న లక్ష్మారెడ్డి తన పార్టీ సభ్యులను ఏకం చేసి అవిశ్వాసం వీగిపోయేలా చేయడంలో విజయం సాధించారు. జడ్పీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై, గ్రామాల అభివృద్ధికి గట్టిగా తన గళం విప్పి నిధులను మంజూరు చేయించుకునే వారు. ఇలా ప్రజలతో మమేకమై నిస్వార్థ రాజకీయాలను నడిపిన లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే గట్టి సంకల్పాన్ని పెట్టుకున్నారు. అయితే 1999లో టికెట్టు లభించక పోవడంతో తీవ్రస్థాయిలో మనస్థాపానికి గురయ్యాడు. ప్రజా సమస్యల మీద ఎంత పట్టుదలతో ఉండేవారో మానసికంగా చాలా సునితమైన మనస్తత్వం కలిగేవారని అతని సన్నిహితులు చెప్పారు. ఎవరికైనా ఏదైనా కష్టం వస్తే కన్నీళ్ళు పెట్టుకునే వాడని తెలిపా రు. అలా మనస్థాపానికి గురైన లక్ష్మారెడ్డి ఆగస్టు 15, 1999లో గుండెపోటుకు గురై మృతి చెందారు. లక్ష్మారెడ్డి మృతి చెందిన వార్త దావానంలా వ్యాపించడంతో ప్రజలు తండోపతండాలుగా అశ్రు నివాళులు అర్పించారు.



## నేడు లక్ష్మారెడ్డి వర్ధంతి..

లక్ష్మారెడ్డి మృతి చెంది 26 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా ప్రజల గుండెల్లో మాత్రం చిరంజీవిగా నిలిచిపోయారు. లక్ష్మారెడ్డి వర్ధంతిని ఆయన సొంత గ్రామంలో, శివంపేట మండలంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా వర్ధంతి సభలు నిర్వహించనున్నారు. ఓవైపు స్వాతంత్ర్య వేడుకలు జరుగుతున్నా మరోవైపు లక్ష్మారెడ్డి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.







# బీ అలర్ట్

## మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు

- హెచ్చరిస్తున్న భారత వాతావరణ శాఖ
- జిల్లా యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలి
- ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలి
- రాబోయే 24 గంటల్లో మెదక్, సంగారెడ్డి జిల్లాలో రెడ్ అలర్ట్
- సహాయక చర్యల కోసం రూ.కోటి విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నాం

**సిద్దిపేట 14 ఆగస్ట్ (సిరి న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ కె హేమావతి, జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిపిఓ, సిపిఓ, డి ఎం అండ్ హెచ్ ఓ, ఎస్ఇ ఎలక్ట్రిసిటీ, డీఈవో, జిల్లా వ్యవసాయ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# మరింత అప్రమత్తంగా ఉండాలి

- భారీవర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు
- కలెక్టర్లతో వీడియో కన్ఫరెన్స్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 14 (సిరి న్యూస్) :**

రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షాలు కురుస్తున్నాయని, గురువారం ఉదయం సగటున 3.9 ఏం .ఏం వర్షపాతం నమోదైందని మంత్రులు, సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయినప్పటికీ రానున్న 24 గంటల పాటు భారీ వర్ష సూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితి తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశామని, ముందస్తుగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల ల ప్రభుత్వ అధికారులు సిబ్బంది అందరూ కార్యస్తానాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కంట్రోల్ రూమ్ గురించిన సమాచారం విస్తృతస్థాయిలో ప్రచారం చేసి ప్రజలకు ఎక్కడైనా వర్షాల కారణంగా ఇబ్బందులు సమస్యలు తలెత్తిన వెంటనే కంట్రోల్ రూమ్ 08455 276155 కు ఫోన్ చేసి చెప్తే సమస్య పరిష్కరించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ముందు జాగ్రత్తగా నారాయణఖేడ్ జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని రోడ్డు సౌకర్యం సరిగా లేని మారుమూల ప్రాంతాలకు చెందిన గర్భిణీలను ముందు జాగ్రత్తగా ఆసుపత్రులకు తరలించి సాంద్ర చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ, విద్యుత్ నీటిపారుదల శాఖ వైద్య ఆరోగ్యశాఖ పోలీస్ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ పరిస్థితులు తక్షణ పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు చేపట్టడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు



# సాంకేతిక విద్య అందించడమే లక్ష్యం




- నాలుగు కోర్సులతో శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభం
- రాబోయే పదేళ్లలో అధునాతన సౌకర్యాలతో కళాశాల నిర్మాస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట 14 ఆగస్టు (సిరి న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల మొదటి సంవత్సర తరగతిలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్, యూనివర్సిటీ రిజిస్టర్ రవికుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కే.లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆర్డీఓ రామ్మూర్తి, ఏసీపీ సదానందం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లో మాట్లాడుతూ.... హుస్నాబాద్ 4 జిల్లాల మద్యలో ఉంది అభివృద్ధి జరపాలని ఉద్దేశంతో శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల 4 కోర్సులతో ప్రారంభించడం నాకు గుండె నిండా సంతోషంగా ఉంది. నేను, వైస్ చాన్సలర్, కలెక్టర్, అందరం కళాశాల స్థాపనకు ఎంతో కృషి చేశామని తెలిపారు. రాబోయే 10 సంవత్సరాల అధునాతన సౌకర్యాలతో కూడిన కళాశాల నిర్మాణం చేస్తానని హామీ ఇస్తున్న.మొదటి బ్యాచ్ మీదే మీరే కళాశాల అంబాసిడర్ లు భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలకు అందించడానికి మీదే మొదటి బ్యాచ్. మారుమూల గ్రామ పిల్లలు సాంకేతిక విద్యను అందించడానికి శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల తీసుకుని వచ్చా. ఎలాంటి సౌకర్యాలు అయినా ఎల్లపుడు అందుబాటు లో ఉండి పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. తల్లి దండ్రులు ఎవ్వరు అధైర్య పడవద్దని అండగా ఉంటానని తెలిపారు. కళాశాల భవన నిర్మాణ 35 ఎకరాల విస్తీర్ణంలో త్వరలో ముఖ్యమంత్రి గారిచే శంకుస్థాపన చేస్తా అకడమిక్ విద్యా ప్రమాణాలు బాగా ఉండి ఇతర కళాశాలతోని పోటీ పడి చదువు చెప్పాలని అధ్యాపకులకు తెలిపారు. సౌకర్యాలు విషయంలో నేను కలెక్టర్ కి చూసుకొంటాం చదవడం మాత్రం మీదే బాధ్యత భవిషత్ పునాది సక్రమంగా ఉండి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ కాసేపు కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థితో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కళాశాల చదువునుండి ఇక్కడికి వచ్చాం. మంత్రి పొన్నం ప్రభాకర్ గారు కళాశాల రావడానికి మరియు అన్ని సౌకర్యాలు అందివ్వడం కోసం ఎంతో కృషి, తపన చేస్తున్నారు. ఈ ప్రాంతం ఇంజనీరింగ్ కళాశాలకు అన్ని విధాల అర్హత ఉంది కాబట్టే ఇక్కడ ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా పరిపాలన తరుపును అన్ని సౌకర్యాలు ఇవ్వడానికి తయారుగా ఉన్నాం. మంచి క్వాలిటీ ప్రొఫెషన్ లు ఉన్నారు. అతి త్వరలో శంకుస్థాపన చేసి నిర్మాణం వేగంగా చేపట్టి కొత్త కళాశాలను అందుబాటులోకి తీసుకువస్తా. నేను చదుకున్నపుడు చిన్న షట్టర్ లో చదువు కున్నా ఎక్కడ చదువుకున్నాం అని కాదు మనం ఎంత డెడికేటెడ్ గా చదువుకున్నామో అది ముఖ్యం. మంచి పెసిలిటీ లు ఉన్నాయి ఫ్యూచర్ లో ప్రతి ఒక్కరూ ఒక ఎంటర్ ప్రైజేస్ గా ఉన్నత శిఖరాలకు ఎదగాలి. మీరు చదివేటప్పుడు కాన్సెప్ట్ అర్ధం చేసుకోవాలని ఉన్నత స్థాయికి ఎదిగి ఈ ప్రాంతానికి జిల్లాకు మరియు మీ తల్లిదండ్రులు మంచి పేరు తీసుకోవాలని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ... హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాల తీసుకురావడం మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ఒక కళ, యూనివర్సిటీ కి స్థాపనకు ఎన్నో ప్రశ్నలు, ఎలా స్టార్ట్ చెయ్యాలనీ మదిలో ఎన్నో ఆలోచనలు మెదిలాయి. క్లాస్ రూమ్, లాబ్స్, ప్రాక్టికల్ గదులు, అన్ని సౌకర్యాలు వస్తున్నాయి. టాప్ మోస్ట్ స్టాఫ్ ఉన్నారు. చదువు అనేది ఒక ఒక యజ్ఞం లాంటిది. పిల్లకు నాణ్యమైన విద్య అందివ్వడం కోసం అన్ని విధాల కృషి చేస్తున్నాం. అన్ని సౌకర్యాలు వచ్చేదాకా ప్రారంభం లో కొంచెం ఇబ్బందులు ఉంటాయని తల్లిదండ్రులు, విద్యార్థులు ఓపిక పట్టాలని తెలిపారు. చిన్న స్థాయి నుండి మన దగ్గర టాలెంట్ సత్తా ఉంటే ఎక్కడికైనా పెద్ద స్థాయి కి వెళ్ళవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో మంచి మంచి అధ్యాపకులను రప్పించే బాధ్యత నాది మీరు ఇష్టపడి చదవాలని తెలంగాణలోని నంబర్ 1 కళాశాల చెయ్యాలని తెలిపారు. ఎప్పుడూ పాజిటివ్ గా థింక్ చెయ్యాలని నెగిటివ్ థింకింగ్ చేయకుండా భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో వెళ్ళాలని మీకు కళాశాలకు మరియు తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ... మన శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 4 కోర్సులతో మొదలు పెట్టడం శుభసూచకం, 35 ఎకరాల స్తలం కూడా కేటాయించారు. 1, 2 సంవత్సరాల లో పర్మనెంట్ కళాశాల బిల్డింగ్ లోకి వెళ్తాం. ఈ ప్రాంతంలో ఐటీ కాలేజ్ అవుతే బాగుండు అనే స్థాయి నుండి పాలిటెక్నిక్, మంత్రి గారి చొరవతో ఇంజనీరింగ్ కళాశాల వచ్చింది. అందరం ఉత్సాహంతో కళాశాలలో అన్ని సౌకర్యాలు సమకూర్చి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.






# అప్రమత్తంగా ఉండాలి



- సిద్దిపేట కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట 14 ఆగస్టు (సిరి న్యూస్):** అధిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి జిల్లా ప్రజలకు సూచించారు. గురువారం రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలిసి అధిక వర్షాల వలన ప్రజల ప్రాణ మరియు ఆస్తి నష్టం కలగకుండా తీసుకోవలసిన చర్యలపై జిల్లా అధికార యంత్రాంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సంబంధించిన అంశాలపై చర్చించి ఆదేశాలు తగు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు మూడు రోజులు ఆకస్మికంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించడానికైనా సిద్ధంగా ఉందని, జిల్లా అధికారి యంత్రాంగం అప్రయత్నం ఉండాలని రాష్ట్ర మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారని తెలిపారు. కావున కావున భారత వాతావరణ శాఖ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని ప్రజలు రాబోయే మూడు రోజులు అప్రమత్తంగా ఉండి జిల్లాలో ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం చేస్తున్న కృషికి సహకరించాలని అన్నారు. అధికారులు ఎవరికీ సెలవులను మంజూరు చేయడం లేదని అన్నిస్థాయిల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉన్నారని అన్నారు. జిల్లాలో ఇప్పటికే 29 నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నాయని సడన్ గా భారీ వర్షం కురిస్తే లోతట్టు ప్రాంతాలలోకి నీరు చేరే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమీప సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని ముఖ్యంగా రెవెన్యూ పంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేసే రిలీఫ్ కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ప్రజలు అవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోరాదని, లో లెవెల్ కాజ్వేలు, వంతెనల పైనుండి వరద నీరు ప్రవహించే సమయంలో ఎట్టి పరిస్థితులను కూడా ప్రజలు మరియు వాహనాలు దాటరాదని సూచించారు. ప్రజలు దెబ్బతిన్న, పాడుబడ్డ ఇళ్లలో ఉండరాదని, ఎప్పుడు నీటి ప్రవాహం పెరుగుతదో తెలియదు కాబట్టి మత్స్యకారులు, యువకులు చేపలు పట్టడానికి వాగులలోకి చెరువుల్లోకి వెళ్లారని సూచించారు, పశువుల కాపర్లు, రైతులు వాగులు గొర్రెలు చెరువుల సమీపంలో మేకలు, గొర్రెలు, పశువులను మేపరాదని, పిల్లలు ఈతలు కొట్టడానికి వాగులు, వంకలకు పంపరాదని, ప్రజలు విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ కోసం ఏర్పాటు చేసే జెండాఫోల్ లను( ఫోల్ లను ఇనుప రాడ్లతో చేస్తారు కాబట్టి) అమర్చేటప్పుడు సమీపంలో గల విద్యుత్ లైన్లను చూసి జాగ్రత్తగా అమర్చాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 24 గంటలు అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్ నెంబర్ 08457-230000 ను సంప్రదించాలని, మండల స్థాయి అధికారుల నేతృత్వంలో మండలంలో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాల వలన నేలలు చిత్తడిగా ఉంటాయని ప్రజలు పరిసరాల తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని సూచించారు. అన్ని స్థాయిల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది మరియు మందులు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చిన సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్ అబ్దుల్ హమీద్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తండా రోడ్ల స్థితిపై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

**నారాయణఖేడ్ ఆగస్టు 14 (సిరి న్యూస్)** : నియోజకవర్గంలోని తండాల రోడ్ల పరిస్థితిపై జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ కు వినతి పత్రం అందజేసిన మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఖేడ్ నియోజకవర్గంలోని నాగల్ గిద్ద మండలం లోని శాంతినగర్ గ్రామపంచాయతీ పరిధి లోని మున్య నాయక్ తండాలో కౌసల్య బాయి, నిండు గర్భిణీ రోడ్డు లేక అంబులెన్స్ సౌకర్యం లేక తన భర్త భుజాలపై ఆసుపత్రికి మోసుకు వెళ్తుండగా మధ్య మార్గంలో ప్రసవించిన సంగతి తెలిసిందే నన్నారు. ఈ ఘటన వల్ల తాండాల పరిస్థితులు పత్రికలు మీడియా సమాజానికి చూపించాయని అన్నారు. ఇలాంటి తండాలు నియోజకవర్గంలో చాలా ఉన్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి రోడ్లు శాంక్షన్ చేయించి టెండర్ అయినా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి. అధికారుల నిర్లక్ష్యం వలన పనులు జరగడం లేదని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఈ సమస్యను పట్టించుకోవడంలేదని ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ జాట్రో హుస్సేన్ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించి నాగల్ గిద్ద మండలంలో జరిగిన సంఘటనకు చలించిపోయి సంఘటన గురించి మరిన్ని వివరాలు అధికారుల నుండి తెలుసుకుని తాండాలలో రోడ్లు వేయించే వరకు అధికారులను ప్రభుత్వాన్ని పని చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో రాజు నాయక్ సురేష్ నెహ్రూ నాయక్ శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.



# వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- ఖేడ్, డీఎస్పీ వెంకట్ రెడ్డి



**నారాయణఖేడ్ ఆగస్టు 14 (సిరి న్యూస్)**: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గ రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి తెలిపారు రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప బయటకి రావద్దని వాగులు వంకలు ఉదృతంగా పారే వద్ద జాగ్రత్త వహించాలని ఆయన కోరారు. ఏవైనా పాడుబడిన ఇళ్లల్లో ఉన్నవారు ప్రభుత్వ భవనాల లోకి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆయన కోరారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే రెవెన్యూ సిబ్బందికి గాని పోలీస్ సిబ్బంది గాని సమాచారం తెలియజేయాలని ఆయన కోరారు.

# 40మంది స్నేహితుల రక్తదానం



**నారాయణఖేడ్ ఆగస్టు 14 (సిరి న్యూస్)** : స్నేహితుని 2వ వర్ధంతి సందర్భంగా ఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన స్నేహితులు, కుటుంబ సభ్యులు 40 మంది రక్తదానం చేయడం జరిగింది.నారాయణఖేడ్ మండలం అబ్బేంధా గ్రామానికి చెందిన కీర్తి శేషులు హెచ్. సుధీర్ 2వ వర్ధంతి సందర్భంగా సుధీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఖేడ్ బ్లడ్ డోనర్స్ ప్రధాన కార్యదర్శి మునీర్ 46 సార్లు రక్తదానం చేయడం జరిగింది. రేగోడ్ మండలం టీ.లింగంపల్లి గ్రామానికి చెందిన శాంరాయినోళ్ళ సంతోష్ రావు పాటిల్,ఖేడ్ బ్లడ్ డోనార్స్ సభ్యుల మోటివేషన్ తో యువకులు అమృత్ రావు,సంబాజీ రావు, నితీష్‌రావు, బస్వరాజ్, గోవింద్ రావు, నవీన్ రావు,రాహుల్ రావు,నర్సింగ్ రావు, సాయిరాం రావు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నారాయణ ఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు మొహమ్మద్ ముజాహెద్ చిస్తీ మాట్లాడుతూ..హృదయ సంబంధిత సమస్యల నివారణకు, కొత్త రక్తం ఏర్పడి వ్యాధినిరోధక శక్తి పెరగడానికి, ముఖ్యంగా ఆపదలో ఉన్న వారికి అత్యవసర చికిత్సల కొరకు మన రక్తం ఉపయోగపడి మరొకరికి ప్రాణదానం అయ్యే అవకాశం ఉంటుందని, కార్యక్రమాన్ని నిర్వహించిన సుధీర్ మిత్రులకు వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో, ఖేడ్ బ్లడ్ డోనర్స్ సభ్యులు సంతోష్ రావు,ఓం ప్రకాష్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది విజయ్, జగన్, స్టాఫ్ నర్స్ లత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన




**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 14 (సిరి న్యూస్)** : ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్ చోర్ గద్దె చోడ్.. అంటూ నినాదాలు చేస్తూ సంగారెడ్డి పట్టణంలోని ఐబి నుండి కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు టిపిసిసి ప్రధాన కార్యదర్శి అనంత కిషన్ తోపాజీ, సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కౌన్సిలర్లు కూన సంతోష్, ఉదయభాస్కర్, పట్టన కాంగ్రెస్ నాయకులు, జార్జ్ ఆంజనేయులు, కిరణ్ తదితర కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లో మహిళ ప్రసవం



**హత్నూర, ఆగస్టు 14 (సిరి న్యూస్)** : అంబులెన్స్ 108 లో పురుటునొప్పిలతో బాధపడుతున్న మహిళలకు అంబులెన్స్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి అంబులెన్స్ లోనే సాధారణ ప్రసవం చేశారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన బేగరి సుజాత 26 గురువారం ఏడు గంటల 28 నిమిషాలకు సుజాతకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబీకులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా , హత్నూర మండలానికి చెందిన 108 అంబులెన్స్ అందుబాటులో లేనందున అదే సమయంలో కంది మండలానికి సంబంధించిన అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చిరంజీవి, పైలెట్ రంజిత్ తక్షణమే స్పందించి అక్కడికి చేరుకొని సుజాత కు, కుటుంబ సభ్యులను అంబులెన్స్ లోకి తీసుకొని ఆసుపత్రికి తరలించే మార్గమధ్యంలో తీవ్రమైన పురిటి నొప్పులు ఎక్కువ రావడంతో అరబిందో (అపిటోరియా) పరిశ్రమ సమీపంలో 108 అంబులెన్స్ లోనే ప్రసవించి మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగింది. తల్లి ,బిడ్డ కు వైద్యం చేసుకుంటూ సంగారెడ్డి ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రి కి తరలించారు.అక్కడ వైద్యులు పరీక్షించగ తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.ఆపద సమయంలో మానవతం చూపిన అంబులెన్స్ 108 సిబ్బంది కి సంగారెడ్డి ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది , కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీ హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**నారాయణఖేడ్ ఆగస్టు 14 (సిరి న్యూస్)** : ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పత్తిరి రామకృష్ణ పిలుపునిచ్చారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు నారాయణఖేడ్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తిరి రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమకారులను గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షతో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో ప్రజలు దేశభక్తిని చాటి సోదర భావంతో మెలిగేలా సామాజిక స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణంలో విద్యార్థులచే తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దశరథ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ నాయకులు పట్నం మాణిక్ తదితరులు పాల్గొన్నారు.



# ఫైలేరియా సర్వే పరిశీలన

**జిన్నారం (సిరి న్యూస్)**: జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం మరియు కొడకంచి గ్రామలలో జరుగుతున్న ఇంటింటి ఫైలేరియా సర్వే ను జాతీయ మలేరియా లక్ష్మణ్ సెంట్రల్ మలేరియా కన్సోలేట్ మరియు పురుషోత్తం పరిశీలించారు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిన్నారం సందర్శించారు. ఫైలేరియా కార్యక్రమము సంతృప్తిగా జరుగుతున్నట్టు తెలియజేశారు డాక్టర్ కోమల్ బాలరాజ్ గౌడ్ సి హెచ్ ఓ శివతేజ మంజుల ఆశ నాగమణి పాల్గొన్నారు







# హర్ ఘర్ తిరంగా యాత్ర

- ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రేపరేపరాడాలి
- 300 మీటర్ల భారీ జాతీయ జెండాతో భాజపా ర్యాలీ

**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 14 (సిరి న్యూస్)** : భారత దేశంలోని ప్రతి ఇంటి పై మువ్వన్నెల జెండా రేపరేపరాడాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణంలో తిరంగా యాత్రను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అదేవిధంగా మెదక్ జిల్లాలో ప్రతి గ్రామ గ్రామాన ప్రతి భారతీయ పౌరుడు తమ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగరవేయాలని అన్నారు. తిరంగా యాత్రలో 300 మీటర్ల భారీ జాతీయ జెండాతో మెదక్ పట్టణంలోని ప్రధాన కూడలిలో బిజెపి నాయకులు విద్యార్థిని విద్యార్థులతో కలిసి తిరంగా యాత్రను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,చోళ రామ్ చరణ్ యాదవ్,మెదక్ జిల్లా అధికార ప్రతినిధి నందా రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్,రాష్ట్ర మాజీ కౌన్సిల్ మేంబర్ సుభాష్ చంద్ర గౌడ్, ప్రధాన కార్యదర్శులు ఎమ్మెల్యేన్ రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, సర్పంచ్ వెల్మకన్న రాజేందర్, హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్లు ఈర్ల రంజిత్ రెడ్డి, అశోక్ సాదుల, మల్లిక,మాజీ కౌన్సిలర్ రమేష్ యాదవ్, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్,అసెంబ్లీ కన్వీనర్ ఏక్కల దేవి మధుసూదన్, జిల్లా నాయకులు లోకేష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ వెలుముల సిద్దిరాములు,శేఖర్ మాజీ మండలాధ్యక్షుడు, జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్, కలికి నాగరాజు మహిళా మోర్చ జిల్లా నాయకులు కవితా రెడ్డి,సంగీత, మౌనిక మెదక్ మండల అధ్యక్షురాలు వీణ,పాపన్నపేట మండల అధ్యక్షులు సంతోచారి, హవేలీఘన్పూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, రామయంపేట టౌన్ అధ్యక్షుడు అవినాష్,నర్సాపూర్ మండల్ అధ్యక్షులు నీలి నాగేష్, మండల ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి,రామాయంపేట మాజీ టౌన్ ప్రెసిడెంట్ శంకర్



గౌడ్, మెదక్ కౌన్సిల్ మేంబర్ బక్కవారి శివ,మెదక్ టౌన్ మాజీ ప్రధాన కార్యదర్శి సుంకోజి రాజు, జిల్లా నాయకులు అల్లం మధు ముక్కా సుధాకర్, మెదక్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, మరియు బానప్ప గారి సుధాకర్ రెడ్డి,జిల్లా నాయకులు ఆకుల రమేష్ చింతల శేఖర్ చిరంజీవి, సత్య నారాయణ గౌడ్, బీజేవైఎం నాయకులు అర్వంద్ వాల్దాస్, శ్యామ్ గౌడ్ మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శివ,బిజెపి నాయకులు భాను బబ్లు సన్నీ, సాయి పృధ్వి బొల్లారం సాయి సంతోష్ మెదక్ టౌన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ఆకుల రాము హవేలీఘన్పూర్ మండలం ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ విష్ణువర్ధన్ పోచయ్య అంకం రమేష్ అంకం శ్రీను సాయి దినేష్ అనిల్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తనిఖీ
- 79వ భారత స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
- టేక్మాల్ ఎస్సై రాజేష్



**టేక్మాల్ ఆగస్టు 14 (సిరి న్యూస్)** : జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఉండెందుకు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా టేక్మాల్ ఎస్సై రాజేష్ తన పోలీసు సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. పోలీస్ స్టేషన్ పరిధి లోని హోటళ్లు, ఆర్టీసీ బస్సు బస్టాండ్ , బస్సులు, వ్యాపార సముదాయాలు, బ్యాంకులలో డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ తో పోలీసు బలగాలతో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎస్సై రాజేష్ మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ తనిఖీలు చేయడం జరుగుతుందని ఎస్సై పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవడానికి ప్రతి ఒక్కరు సహకరించగలరని ఎసై సూచించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కల్తీ కల్లు విక్రయాలు!

- కల్తీ కల్లును అరికట్టాలి
- కాగితంపల్లి, రాంపూర్ గ్రామాల్లో జోరుగా కల్తీ కల్లు విక్రయాలు



**అల్లాదుర్గం.. ఆగస్టు 14 ( సిరి న్యూస్):** మండలంలో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. స్వచ్ఛమైన కల్లు కు బదులు ప్రాణాంతకమైన మత్తు పదార్థాలను కలుపుతూ కృత్రిమ కల్లును తయారు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ధనవర్జనే లక్ష్యంగా కొందరు వ్యాపారులు కల్తీ కళ్ళు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అల్లాదుర్గం మండలంలోని కాగితంపల్లి, రాంపూర్ గ్రామాలలో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయని స్వచ్ఛమైన కల్లు కు బదులు చెట్ల నుండి తీసిన కొద్దిపాటి కల్లులో, కృత్రిమ ప్రాణానంతక మత్తు పదార్థలు కలుపుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం తప్ప చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజల విమర్శలు వినిపిస్తున్నాయి. ఆల్ఫోజలం, డైజోఫామ్ లాంటి రసాయనతో కల్లు తయారు చేయడం వల్ల సేవించేవారు మత్తులోకి వెళ్లిపోవడం, అనారోగ్య సమస్యలకు గురికావడం, కాకుండా ప్రమాదాలకు కూడా గురవుతున్న సందర్భాలు ఉన్నాయి. మోకాళ్ళ నొప్పులు, బుద్ధి మందగించడం, బిపి షుగర్ లాంటి, వ్యాధుల దరిచేరి ఆస్కారం ఉండడమే కాకుండా, మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి, కల్తీ కల్లు తో ఎన్నో నష్టాలు జరుగుతున్న సందర్భాలు అనేకం. ఎక్సైజ్ అధికారులు ఆయా ప్రాంతాల్లో తూతూ మంత్రంగా కల్లు దుకాణాలు తనిఖీ చేస్తూ మామూళ్లు తీసుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నంత అధికారులు, నిఘా విభాగం వారు స్పందించి కల్తీకల్లు పై నిగా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# యూరియా కోసం బారులు

- ప్రతి రైతుకు యూరియా బస్తాలు అందేలా చూసిన ఏవో ఝూన్సీ




**వెల్దుర్తి ఆగస్టు 14, (సిరి న్యూస్):** వెల్దుర్తి మండల కేంద్రంలో ఉన్న పి ఎస్ సి ఎస్ కేంద్రం వద్ద గురువారం యూరియా కోసం రైతులు బారులు తీశారు . ఈరోజు ఉదయాన్నే వెల్దుర్తి పిఎసిఎస్ కేంద్రానికి 586 బస్తాల యూరియా అందుబాటులోకి రాగానే విషయం తెలుసుకున్న వెల్దుర్తి చుట్టుపక్కల గ్రామాల రైతులు ఒకేసారి గుమ్మి గుడారు. లారీ నుండి యూరియా దించక ముందే రైతన్నలు యూరియా అందుతుందో లేదో అని ఉద్దేశంతో వేదనపడ్డారు. విషయం తెలుసుకున్న వెల్దుర్తి మండల ఏవో ఝూన్సీ, పీఎసిఎస్ కేంద్రం వద్దకు వచ్చి యూరియా బస్తాలు ప్రతి రైతుకు అందే విధంగా అక్కడే నిలబడి ఏటువంటి గొడవ కాకుండా రైతు నుండి ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని, మిగతా గ్రామాలకు కూడా లారీలు ఈరోజు మధ్యాహ్నం వరకు వస్తాయని రైతులకు సర్ది చెప్పి కేంద్రం వద్ద ఉన్న ఉద్యోగులచే యూరియా సరఫరా చేశారు. వర్షాలు సమృద్ధిగా కురియడంతో యూరియా అవసరమంటుందని ఇప్పటికైన ప్రభుత్వం దృష్టి సారించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.





# విధుల పట్ల వైద్యాధికారి నిర్లక్ష్యం

- బీజేపీ జిల్లా నాయకులు కే బ్రహ్మం

**అల్లాదుర్గం. ఆగస్టు 14 (సిరి న్యూస్)** : ఆరోగ్యశాఖ మంత్రి సొంత ఇలాకాలో వైద్యులు సమయపాలన పాటించడం లేదని , 9 గంటలకల్లా ఆసుపత్రిలో ఉండాల్సిన డాక్టర్ 11 గంటలు దాటిన రావడంలేదని, డాక్టర్లు ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందుబాటులో ఉండడం లేదని జిల్లా బిజెపి నాయకులు కే బ్రహ్మం అన్నారు. శుక్రవారం అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో నిత్యం వైద్యం కోసం అధిక సంఖ్యలో పేషెంట్లు వస్తున్న, మెడికల్ ఆఫీసర్ సమయపాలన పాటించడం లేదని రోగులు చెబుతున్నారని, మంత్రి నియోజకవర్గం లో డాక్టర్ రోగులకు అందుబాటులో లేకపోవడం విచారకరమన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులు ను వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అడగ్గా , డాక్టర్ కోసం నిరీక్షిస్తున్న సమయానికి రావడం లేదని, సరైన చికిత్స జరగడం లేదని, వైద్య సిబ్బంది టాబ్లెట్లు ఇచ్చి పంపుతున్నారని, పేషెంట్లు చెప్పడంతో, మెదక్ డిఎంహెచ్ఓకు ఫోన్ చేసి డాక్టర్ ఉదయం 9 గంటల కు విధులకు హాజరు కావలసి ఉండగా 11 గంటల వరకు రావడం లేదని రోగుల బాధలను జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, ఆస్పత్రి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు.

**మంత్రిగారు ఈ దావఖానాను 24 గంటలు ఎప్పుడు చేస్తారు**

24 గంటల ఆసుపత్రి మారుస్తామని ఆరోగ్య మంత్రి చెప్పి ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు దీనిపై ఎలాంటి కార్యచరణ జరగకపోవడం విచారకరమని, నియోజకవర్గ, మండల ప్రజల కోసం మంత్రిగారు వెంటనే ఏ ఆసుపత్రిని 24 గంటల ఆస్పత్రిగా మార్చాలని పేర్కొన్నారు. అలాగే అల్లాదుర్గం మండలం లో ఎన్నో సమస్యలు ఉన్నాయని మండలాన్ని అభివృద్ధి చేసేలా మంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆడబిడ్డ పెళ్లికి చేయూత

- పేదరికం పెళ్లికి అడ్డుకాకూడదని
- పుస్తె మట్టెలు అందజేసిన
- ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్



**పాపన్నపేట ఆగస్టు 14 (సిరి న్యూస్)**: సమాజంలో పేదరికం పెళ్లికి అడ్డు కాకూడదని, మానవత్వం ఇంకా బ్రతికే ఉందని చాటి చెబుతూ బీఆర్ఎస్ నాయకుడు ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. నాగుసాని పల్లి గ్రామానికి చెందిన నిరుపేద దంపతులైన ఆరేపల్లి వైకుంఠం లలిత కూతురు పెళ్లికి పుస్తె, మట్టెలు స్వయంగా పెళ్లి వద్దకు వెళ్లి అందజేసి పెద్దదిక్కుగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,సమాజంలో ఇలాంటి పేద కుటుంబాలకు అండగా నిలవడం మనందరి బాధ్యత. ఇలాంటి సహాయాల ద్వారా వచ్చే సంతోషం అమూల్యమైనది అని పేర్కొన్నారు. ఆయన చేసిన ఈ సహాయానికి వధువు కుటుంబ సభ్యులు మరియు బంధువులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ పెంటయ్య తొ పాటు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు



**చేగుంట ఆగస్టు 14 (సిరి న్యూస్)** : యూరియా కోసం చేగుంట లోనీ ఆగ్రో రైతు సేవ కేంద్రం ముందు రైతులు భారీగా లైన్ లో నిలబడి యూరియా కొనుగోలు చేస్తున్నారు. అగ్రోస్ వాళ్లు యూరియా కావలిసిన రైతులు తమ ఆధార్ కార్డు , పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురవాలి బోర్డు పెట్టారు. ఒకవైపు భారీ నుండి, అతిభారీ వర్షాలు అని ప్రభుత్వ అధికారులు ప్రకటించిన, లెక్క చేయకుండా రైతులు యూరియా కోసం కష్టాలు తప్పడం లేదు అని వాపోతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం యూరియా పైన దృష్టి సారించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# డ్రగ్స్ కోసం తనిఖీలు

**పెద్దశంకరంపేట ఆగస్టు 14 (సిరి న్యూస్)** : గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు జిల్లా ఎస్పీ ఆదే శాల మేరకు గురువారం పెద్ద శంకరంపేట బస్టాండ్ ఆవరణలో తర్ఫీదు పొందిన పోలీస్ జాగిలాలతో స్థానిక ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక పోలీస్ బెటాలియన్ తో మార్కెట్ బస్టాండు పరిసర ప్రాంతాలలో మత్తు పదార్థాలను గుర్తుపట్టడానికి తని ఖీలు చేపట్టినట్లు ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలను బస్సుల్లో రవాణా చేసే ముఠాలు బస్టాండు పరిసర ప్రాంతాలలో నిల్వచేసే అవకాశం ఉందన్నారు. నిలువచేసే మత్తు పదార్థాలను ముఠా సభ్యులు తీసుకెళ్లినప్పటికీ తర్ఫీ దు పొందిన జాగిలాలు మత్తు పదార్థాలను గుర్తించగలుగుతాయని ఆయన తెలిపారు. అందుకోసమే ప్రత్యేకంగా పోలీస్ జాగి లాలతో తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. యువత మ త్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు. మత్తు పదార్థ రహి త జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలీస్ సిబ్బంది స్పెషల్ టీమ్ పాల్గొన్నారు..

# ద్విచక్ర వాహనాన్నిఢీకొట్టిన కారు

- వ్యక్తి మృతి



**నార్సింగి, ఆగస్టు 14 (సిరి న్యూస్)** : ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టగా వ్యక్తి మృతి చెందిన ఘటన జాతీయ రహదారి 44 మండల పరిధి వల్లూరు వద్ద చోటు చేసుకుంది. ఎస్ఐ బీమరి సృజన, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వల్లూరు గ్రామానికి చెందిన ఆనందాస్ శేఖర్ (35) తన పొలానికి గురువారం సాయంత్రం 4:30 ప్రాంతంలో ద్విచక్ర వాహనం పై బయలుదేరాడు. రామాయంపేట వైపు వెళుతున్న కారు శేఖర్ ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీ కొట్టగా రోడ్డు పై పడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ సృజన సిబ్బంది తో పాటు చేరుకుని క్షతగాత్రుని 108 వాహనంలో బంధువుల అభీష్టం మేరకు చికిత్స కోసం నార్సింగి లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న శేఖర్ ను డాక్టర్లు పరీక్షించి మరణించినట్లుగా నిర్ధారించారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు.



# 18న స్పాట్ అడ్మిషన్లు

- గిరిజన సంక్షేమ గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ గంగారామ్ నాయక్

**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 14 (సిరి న్యూస్)**: గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పరిధిలోని మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోగల గురుకులాల్లో పరిమిత సంఖ్యలో ఉన్న 5 నుండి 9 వ తరగతుల ఖాళీల భర్తీ కోసం ఈ నెల 18 న పెర్కిట్ లోగల చీమన్ పల్లి గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు ఆ సంస్థ రీజినల్ కో ఆర్డినేటర్ గంగారామ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన విద్యార్థులు మాత్రమే ఈ కౌన్సిలింగ్ అర్హులన్నారు. ఎంట్రెన్స్ టెస్ట్ మార్కులు, నియోజకవర్గ స్థానికత, డేట్ ఆఫ్ బర్త్ ఆధారంగా పూర్తి పారదర్శక పద్ధతిలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మాత్రమే కౌన్సిలింగ్ ఉంటుందని, ఆలస్యంగా వచ్చిన వారు కౌన్సిలింగ్ కు అనర్హులన్నారు. అనాథ గిరిజన విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. బోనఫైడ్ ఆధారంగా డేట్ ఆఫ్ బర్త్, స్థానికత తీసుకుంటామన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్ తప్పకుండా తీసుకుని రావాలని కోరారు.





# భారీ చిత్రానికి పూజ

- పాల్గొన్న చింతా ప్రభాకర్, ప్రొడ్యూసర్ శివరాజ్ పాటిల్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 14 (సిరి న్యూస్):** సదాశివపేటకు చెందిన డైరెక్టర్ హరి చందన్ కొత్త సినిమా సుప్రీం వారియర్స్ భారీగా రామనాయుడు స్టూడియోలో ప్రారంభించారు. ఆది అక్షర ఎంటర్టైన్మెంట్స్, హర్కిలస్ కెప్టెన్ సినిమాస్ బ్యానర్ల ద్వారా సంయుక్తంగా నిర్మిస్తున్న భారీ చిత్రం,రామానాయుడు స్టూడి యోలో ఘనంగా పూజా కార్యక్రమం, టైటిల్ అండ్ పోస్టర్ లాంచింగ్ కూడా జరిగింది.ఈ చిత్రానికి నిర్మాత పెదపూడి బాబురావు (యూఎస్ఏ) నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుంది డైరెక్టర్ హరిచందన్. పూజా కార్యక్రమంలో భాగంగా పూజను డాక్టర్ మురళీ మోహన్ తన చేతుల మీదుగా ప్రారంభించారు. సీనియర్ దర్శకనిర్మాత శ్రీ ధవళ సత్యం గౌరవ దర్శకత్వం చేశారు. బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, సినిమాకు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. అలాగే ప్రముఖ నిర్మాతలు బెల్లంకొండ సురేష్, శివరాజ్ పాటిల్, మార్కాపురం శివకుమార్, శ్రీనివాస్ రెడ్డి, మరికొందరు రాజకీయ సిని ప్రముఖులు ఈ పూజా కార్యక్రమానికి ఓపెనింగ్ కి రావడం జరిగింది. చిత్రం నిర్మాణ దర్శకుడు హరిచందన్ మాట్లాడుతూ.. మా ఈ పూజ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ అతిథులకు, రాజకీయ సిని ప్రముఖులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సదాశివపేట పట్టణ వాసిగా సదాశివపేటతో నాకున్న అనుబంధం వల్ల మా టౌన్ కి సంబంధించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని, ప్రొడ్యూసర్ శివరాజ్ పాటిల్ ని ఆహ్వానించడం జరిగింది. వారు రావడం మా చిత్ర యూనిట్ కి చాలా సంతోషంగా ఎందుకంటే నా గత సినిమాలు చెన్నై లో ముంబైలో ఓపెనింగ్ అయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో నా మొదటి సినిమా ఓపెనింగ్ ఈ సినిమా అలాగే చిత్ర విషయాలను తెలుపుతూ ఈ సినిమా ప్రొడ్యూసర్ ఎన్నారై అమెరికాలో స్థిరపడిన పెదపూడి బాబురావు అమెరికా న్యూజెర్సీ లో ఒక బిజినెస్ మాన్, తనకు పెదపూడి బాబురావుకి తనకి మంచి స్నేహ సంబంధం ఉందని తనకు సినిమాల పట్ల గౌరవం ఇష్టం ఉందని తెలుసుకొని తనని కూడా మన తెలుగు ఇండస్ట్రీ కి టాలీవుడ్ నుండి ఒక ప్రొడ్యూసర్ గా పరిచయం చేయడానికి ఈ సుప్రీం వారియర్స్ అనే కథని ఎంచుకోవడం జరిగింది. ఈ సినిమా ప్రధానంగా యుద్ధ సైనికుల కుటుంబాల నేపథ్యంలో సాగుతుంది. టు టైం లైన్స్ లో పాత్రల చుట్టూ తిరిగే సాంకేతికమైన యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమైన కథగా ముఖ్యంగా ఇండియాలో అందరికీ పరిచయం ఉన్న ఎనిమిది మంది హీరోలని ఒకే సినిమాలో చూపించే ప్రయత్నం చేస్తున్నాము. అందులో ప్రధానంగా కొంతమంది హీరోలని కలవడం జరిగింది. ప్రముఖమైన హీరోలని క్యారెక్టర్లుగా నటించడానికి ఒప్పించడం జరుగుతుంది. త్వరలోనే వారి పూర్తి వివరాలు మా ప్రొడక్షన్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది. ప్రస్తుతానికి ఈ కార్యక్రమంలో సుప్రీం వారియర్స్ అనేవి ఒక టైటిల్ మరియు మా కాన్సెప్ట్ పోస్టర్ని మా బ్యానర్ ని మా ప్రొడ్యూసర్ ని పరిచయం చేయడానికి ఈ కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కాబోతుంది. చిత్ర నిర్మాణం పంజాబ్, కలకత్తా, కాశ్మీర్ తో పాటు మన తెలుగు రాష్ట్రాల్లో కూడా షూటింగ్ జరుపుకోబోతుంది. భారీ తారాగణంతో సాంకేతిక నిపుణులతో మొదటి షెడ్యూల్ ప్రారంభం కాబోతుంది. ఈ సందర్భంగా ఇండియన్ ఆర్మీ సైనికులకి సైనిక కుటుంబాలకితెలుగు ప్రేక్షకులకి తెలుగు ప్రజలకి నా ద్వారా నా సినిమా ప్రొడక్షన్ ద్వారా ఆగస్టు 15 ఇండిపెండెన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు.

# సెంట్రల్ జైలు కందిలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సందర్శన

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 14 (సిరి న్యూస్) :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలత జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య సెంట్రల్ జైలు కంది నందు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బెరక్లూ, గదులు, వంట గది, మరియు బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని ఖైదీలు బెరక్లూ క్షున్నంగా పరిశీలించి వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్ గారికి తెలియజేసారు. మరియు వారికీ ఖైదీలతో వారికీ సమయానికి బైల్స్, ములాఖత్ అందుతున్నాయ,కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియపరిచారు. ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది ఖైదీల కోసం వన్డే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య , జైలు సిబ్బంది పాల్గొన్నారు.



# నల్లపోచమ్మ హుండి ఆదాయం రూ. 7. 43 వేలు



**కౌడిపల్లి ఆగస్టు 14 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ 7 లక్షల,43 వేల,345 రూపాయలు వచ్చినట్లు ఈఓ రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం వద్ద గురువారం ఈవో రంగారావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు శివప్ప ,, విగ్నేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాలుగు నెలల 19 రోజుల కు సంబంధించి అధికారులు, పోలీసులు, శ్రీ శివ కేశవ స్వచ్ఛంద సేవా సంస్థ ఉప్పల్ ,భక్తుల సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించాగా. రూ 7 లక్షల,43 వేల,345 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఆదాయాన్ని దేవాదయ శాఖ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కూచన్ పల్లి ఈవో శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ అనుమనోళ్ళ రాములు ,మాజీ సర్పంచ్ సాయిలు, పోలీసు సిబ్బంది ప్రవీణ్ ,శంకర్ , గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి, ,ఆలయ సిబ్బంది రాజు, అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం

- బీఆర్ఎస్ శివంపేట్ మండల అధ్యక్షులు రాజా రమణా గౌడ్



**శివంపేట్ ఆగస్టు 14 (సిరి న్యూస్):** కీర్తి శేషులు స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ఉదయం 10 గంటలకు నర్సాపూర్ లోని సాయి కంజర్ల ఫంక్షన్ హాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం , నర్సాపూర్ నియోజక వర్గంలోని పదవ తరగతి లో వివిధ మండలాల ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుంది. బిఆర్ఎస్ శివంపేట్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణా గౌడ్ మాట్లాడుతూ కార్యక్రమానికి మండలంలోని యువకులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు

# ప్రతిరోజు ప్రజాసేవలో తాజా మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్త

- బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం



**శివంపేట్ ఆగస్టు 14 (సిరి న్యూస్):** శివంపేట్ మండల్ పోతుల బోగూడ గ్రామంలో నిరుడి నర్సింలు తల్లి నీరుడి బాలమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పత్రాల ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,స్వామి గౌడ్,పందుల వెంకటేష్,గద్దె శ్రీకాంత్,గద్దె నెల్లూరు,వెంకటేష్,దుర్గయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# స్వర్గీయ గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి



- పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరం, అన్నదానం



**పటాన్ చెరు, ఆగష్టు 14 (సిరి న్యూస్)** : పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రథమ కుమారుడు స్వర్గీయ గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలను పటాన్ చెరు జీఎంఆర్ యువసేన, జివిఆర్ ఫ్రెండ్స్ కలిసి సంయుక్తముగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు పట్టణం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జివిఆర్ ఫ్రెండ్స్ రక్తదానం నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని ఫ్రీడమ్ పార్క్ ఎదురుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే తండ్రికి తగ్గ తనయుడుగా పటాన్ చెరు నియోజకవర్గ రాజకీయాల్లో, సేవా కార్యక్రమాలలో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప స్ఫూర్తి ప్రదాత విష్ణు అని కొనియాడారు. పటాన్ చెరు పట్టణంతో పాటు పెద్ద కంజర్ల శిరీష ఫౌండేషన్, శాంతినగర్ కాలనీ, ఆల్విన్ కాలనీలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రం రెడ్డి, గూడెం కుటుంబ సభ్యులు, పరమేష్ యాదవ్, భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# ఈషా గ్రామోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 14 (సిరి న్యూస్)** : ఆటలు సామరస్యాన్ని, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామోత్సవం వేడుకకు సంబంధించిన వాల్‌పోస్టరును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ఆవిష్కరించారు. ఈశా ఫౌండేషన్ గత మూడు సంవత్సరాలుగా గ్రామోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈశా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆటల ద్వారా వినోదం తోపాటు, అంతరించిపోతున్న సంప్రదాయ కళల పునరుద్ధరణే లక్ష్యంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల క్రీడలను ప్రోత్సహించడానికి ఈనెల 23 తేదీన సంగారెడ్డి అంబేద్కర్ మైనదానంలో పురుషులకు వాలీబాల్, మహిళలకు త్రోబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. 14 సంవత్సరాలు పురుషులకు, 13-21 పైబడి ఉన్న మహిళలు అర్హులని తెలిపారు. గెలుపొందిన వారికి నగదును అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, ఈషా వాలెంటరస్ పవన్ కుమార్ , సుభాన్, మనోజ్, జీవి శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, విఠల్, మోహన్, సుమలత, భాను, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

# ఉచితంగా ఇంటింటికీ మొక్కల పంపిణీ



**జిన్నారం (సిరి న్యూస్)** : గడ్డపోతారా మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో స్థానిక రాక్ సాండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు ఉచితంగా 400 మామిడి, పనస మొక్కలని గడ్డపోతారం మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరమణ చేతుల మీదుగా మాదారం గ్రామ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మానవ జీవితంలో ఆక్సిజన్ చాలా ముఖ్యమైనది కావున చెట్లను పెంచడం ద్వారా మానవులకు చాలా రకాలుగా మానవ మొనగడకు తోడ్పడతాయి కాబట్టి అందరూ మొక్కలు నాటి వృక్షాలను రక్షిస్తూ మంచి ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు అదేవిధంగా రాక్సండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు ఉచితంగా మొక్కలు పంచడం గొప్ప విషయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరమణ మరియు శానిటైజేషన్ అధికారి నవీన్ కుమార్ , రాక్సండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి సుబ్బారావు మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, కే రాజు గౌడ్ ఎస్ విజయ్ గౌడ్ విద్యార్థి జి గణేష్ మల్లేష్, ఎల్లయ్య, టి రాజు సింగ్, బల్వీర్ సింగ్, గడ్డమీద గణేష్, అశోక్, ఆంజనేయులు, శేఖర్, సంతోష్, నర్సింగరావు, నరసింహ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీటింగ్‌కు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యేను అడ్డుకున్న పోలీసులు



**నారాయణఖేడ్ ఆగస్టు 14 (సిరి న్యూస్)** : నాగలిగిద్ద మండల్ కరస్ గుత్తి గ్రామంలో కార్యకర్తల మీటింగ్ కు వెళ్తుంటే అడ్డుకున్న పోలీసులు ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని నాగల్ గిద్ద మండలం కరస్ గుత్తిలో ఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, ని అడ్డుకున్న పోలీసులు నాగల్ గిద్ద మండల స్థాయి కార్యకర్తల సమావేశానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గని పోలీసులు అడ్డుకున్నారు. కార్యకర్తలతో మాట్లాడడానికి కూడా భావ స్వేచ్ఛ లేకుండా కాంగ్రెస్ పార్టీ వారు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిర్బంధాలు ఎక్కువయ్యాయని ప్రజలకు భావ స్వేచ్ఛ లేకుండా నిర్బంధించడం ఎంతవరకు సభావని ప్రశ్నించారు. ఇది ప్రజా పాలన కాదు ఎమర్జెన్సీ పాలనన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఏ విధంగా చేశారో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తోందని ఆయన అన్నారు. కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొందామని వెళ్తుంటే ఈ అడ్డుకోవడం ఏందని ఆయన మండిపడ్డారు. ఆయన వెంట కల్లేరు మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, కిష్టాపూర్ ప్యాక్స్ చైర్మన్ కృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, తదితరులు ఉన్నారు.

## బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా పవన్ కుమార్



**సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్ట్ 14 (సిరి న్యూస్)** : బిజెపి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా సంగారెడ్డి పట్టణానికి చెందిన పెరుమళ్ళ పవన్ కుమార్ ముదిరాజ్ నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. పవన్ కుమార్ విద్యార్థి దశ నుండి ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ కార్యకర్తగా 2002 నుండి బిజెపి బూత్ సాయి కార్యకర్తగా 2003 నుండి 2006 వరకు బీజేవైఎం పట్టణ కార్యదర్శిగా 2006 నుండి 2009 వరకు ప్రధాన కార్యదర్శి 2009 నుండి 2012 వరకు పట్టణ అధ్యక్షులుగా 2013 నుండి 2016 వరకు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షునిగా 2016 నుండి 2019 వరకు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా 2019 నుండి 2024 వరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షునిగా 2024-25 బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేశారు పార్టీ కోసం కష్టపడ్డందుకు పవన్ కుమార్ ని ఎన్నుకున్నారని పవన్ తెలిపారు. ఎంపీ, రఘునందన్ రావు కి ఎమ్మెల్సీ, అంజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తన పట్ల నమ్మకం ఉంచి బాధ్యతలు అప్ప చెప్పినందుకు పార్టీ కోసం తన వంతు సహాయం చేస్తానని తెలిపారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును ఖండిస్తున్నాం

- సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ నాయకులు విక్రమ్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 14 (సిరి న్యూస్)** : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా గ్రామ పోడు రైతుల అక్రమ అరెస్టులను అడ్డుకున్న బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు విక్రమ్ పేర్కొన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ రోడ్డెక్కిన రైతన్నలకు మద్దతు తెలపడమే బిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పా? రైతుల చేతులకు బేడీలు వేయడం, అక్రమంగా అరెస్టులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా? కౌటాలా పోలీసు స్టేషన్‌లో నిర్బంధించిన ప్రవీణ్ కుమార్ సహా బిఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని విక్రమ్ పేర్కొన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.